క్లుప్తంగా

విద్యార్థులకు క్రీడా సామగ్రి వితరణ

గార: అంపోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కృషి సంస్థ సభ్యులు క్రీడా సామగ్రిని బుధవారం అందజేశారు. వాలీబాళ్లు, బ్యాడ్మింటన్ రాకెట్లు, బాల్ బ్యాడ్మింటన్ బ్యాట్లను అందజేసిన అమ్మాన్‌రావును హెచ్‌ఎం జ్యోతి లక్ష్మీనారాయణ, పీఈటీ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

బస్‌షెల్టర్ ప్రారంభం



బస్‌షెల్టర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకర్

శ్రీకాకుళం రూరల్: పాత్రునివలస గ్రామంలో స్థానికులంతా చందాలు వేసుకొని నిర్మించుకున్న బస్‌షెల్టర్‌ను శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ బుధవారం ప్రారంభించారు. స్థానిక నాయకులు పంచిరెడ్డి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహం ఆవిష్కరణ



గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సర్పంచ్ అనిత

గార: బాపూజీ మార్గం అందరూ అనుసరించదగ్గదని శ్రీకూర్మం సర్పంచ్ గోరు అనిత అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా శ్రీకూర్మం జెడ్పీ ఉన్నత పాఠశాలలో పూర్వపు ఉపాధ్యాయులు నందికేశ్వరరావు సమకూర్చిన బాపూజీ విగ్రహాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న నందికేశ్వరరావు దంపతులను, శిల్పిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బరాటం నాగేశ్వరరావు, అందవరపు బాలకృష్ణమూర్తి, కోరాడ వెంకటరావు, హెచ్‌ఎం కృష్ణకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేటి నుంచి కాలేజీలకు దసరా సెలవులు

శ్రీకాకుళం న్యూకాలనీ: ఇంటర్మీడియెట్ విద్యను అందిస్తున్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కాలేజీలకు ఈ నెల 3 నుంచి 13వ తేదీ వరకు దసరా సెలవులను ప్రభుత్వం ప్రకటించిందని ఇంటర్మీడియెట్ బోర్డు జిల్లా ఆర్ఐఓ పి.దుర్గారావు తెలిపారు. సెలవు రోజుల్లో కళాశాలలు తెరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రాజరాజేశ్వరికి క్షీరాభిషేకాలు



పూజలందుకున్న రాజరాజేశ్వరి అమ్మవారు

శ్రీకాకుళం కల్చరల్: శ్రీకాకుళం గుడివీధిలోని ఉమారుద్రకోటేశ్వరస్వామి ఆలయంలో పోలాల అమావాస్యను పురస్కరించుకొని రాజరాజేశ్వరీదేవి అమ్మవారికి క్షీరాభిషేకాలు బుధవారం జరిగాయి. ఆలయ అర్చకులు ఆరవెల్లి శ్రీరామమూర్తి, చంద్రశేఖరశర్మల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవీ నవరాత్రి ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు. అలాగే విశాఖ బీ కాలనీలోని షిర్డీసాయి మందిరంలో పోలాల అమావాస్య పూజలను మహిళలు చేశారు.

రాజస్థానీల ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు

శ్రీకాకుళం కల్చరల్: రాజస్థానీయుల ఆధ్వర్యంలో గురువారం నుంచి తొమ్మిది రోజుల పాటు దసరా ఉత్సవాలను పట్టణంలోని టౌన్‌హాల్‌లో నిర్వహిస్తున్నట్లు విష్ణుసేవా సంఘం సభ్యులు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. రోజూ సాయంత్రం ఏడు గంటల నుంచి పూజలు, దాండియా నృత్యాలు ఉంటాయని ప్రతినిధులు రాజేంద్ర కర్నాని, భగత్‌సింగ్, వరద్‌రాజ్, దల్‌పత్ సింగ్, షుక్‌రాజ్, హరిష్, భరత్, శోభారామ్, నరపత్‌లు తెలిపారు.

జంగిల్ క్లియరెన్స్



పొక్లెయినర్‌తో తుప్పలను తొలగిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: జాతీయ రహదారి నుంచి ఫరీదుపేట గ్రామం వరకు బుధవారం తుప్పలను తొలగించారు. సర్పంచ్ కొత్తకోట పూర్ణచంద్రరావు పర్యవేక్షించారు. గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య పనుల నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ తెలిపారు.

గాంధీ మార్గం అనుసరణీయం

జాతిపిత మహాత్మాగాంధీ చూపించిన మార్గం ప్రతిఒక్కరికీ అనుసరణీయమని వక్తలు అన్నారు. గాంధీ జయంతిని ఊరూరా బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలు, గ్రంథాయాల్లో జరిగిన వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొని.. గాంధీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన అడుగు జాడల్లో నేటి యువత నడవాలని పిలుపునిచ్చారు. మానవాళి చరిత్రలో ఒక సమున్నత శిఖరం గాంధీజీ అన్నారు. మహాత్ముని ఆశయాలు, ఆలోచనలను పాటించాలన్నారు. దేశానికి స్వాతంత్య్ర సాధనలో బాపూజీ చేసిన త్యాగాలు, పోరాటాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

–సాక్షి నెట్‌వర్క్



అరసవల్లి: విద్యుత్‌శాఖ సర్కిల్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



శ్రీకాకుళం రూరల్: రెవెన్యూ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న తహసీల్దార్ గణపతిరావు



అరసవల్లి: గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జెడ్పీ సీఈవో ఆర్.వెంకట్రామన్ తదితరులు



శ్రీకాకుళం రూరల్:గాంధీకి నివాళులర్పిస్తున్న దళిత సంఘాల నాయకులు



శ్రీకాకుళం రూరల్: నైరా వ్యవసాయ కళాశాలలో గాంధీజీకి నివాళులర్పిస్తున్న డీన్ ఎం.ఎం.భరతలక్ష్మి తదితరులు



శ్రీకాకుళం న్యూకాలనీ: ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌లో గాంధీ విగ్రహానికి నివాళ్లర్పిస్తున్న ప్రిన్సిపాల్ సురేఖ



శ్రీకాకుళం కల్చరల్: దేశల్లవీధిలోని గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గొండు శంకర్



శ్రీకాకుళం న్యూకాలనీ: గాంధీజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మహిళా కళాశాల ప్రిన్సిపాల్ సూర్యచంద్ర



శ్రీకాకుళం కల్చరల్: కలెక్టర్ కార్యాలయం రోడ్డులోని ఆంధ్రా బాప్టిస్టు చర్చిలో శాంతిప్రార్థనలు



శ్రీకాకుళం అర్బన్: గాంధీ మందిరంలోని మహాత్ముని విగ్రహానికి నివాళులర్పిస్తున్న కమిటీ ప్రతినిధులు



శ్రీకాకుళం అర్బన్: స్వాతంత్య్ర సమరయోధుల స్మృతి వనంలో మాజీ ప్రధానమంత్రి లాల్‌బహుదూర్‌శాస్త్రి విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రతినిధులు



జి.సిగడాం: ఆనందపురం యూపీ పాఠశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, నాయకులు



ఎచ్చెర్ల: ధర్మవరంలో మొక్కలను నాటుతున్న మేముసైతం స్వచ్ఛంద సంస్థ సభ్యులు



ఎచ్చెర్ల: ముద్దాడలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న గ్రామస్తులు



శ్రీకాకుళం అర్బన్: ఇందిరావిజ్ఞానభవన్‌లో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



శ్రీకాకుళం క్రైమ్: జిల్లా పోలీస్ కార్యాలయంలో మహాత్మునికి సెల్యూట్ చేస్తున్న ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి తదితరులు



రణస్థలం: పైడిభీమవరంలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆర్య వైశ్యులు



రణస్థలం: హైస్కూల్లో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న సీపీఎం నాయకులు



రణస్థలం: గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న వైఎస్సార్‌సీపీ పిన్నింటి సాయికుమార్



ఎచ్చెర్ల: లావేరు ఉన్నత పాఠశాలలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పిస్తున్న ఉపాధ్యాయులు



ఎచ్చెర్ల: పెద్దరావుపల్లి ప్రాథమిక పాఠశాలలో పేద విద్యార్థులకు పోటీ పరీక్షల పుస్తకాలు అందజేస్తున్న హెచ్‌ఎం స్వరకుమారి



ఎచ్చెర్ల క్యాంపస్: చిలకపాలెంలోని శ్రీశివానీ ఇంజినీరింగ్ కళాశాలలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు



ఎచ్చెర్ల క్యాంపస్: ముద్దాడలో దుస్తులు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు బెందు రామారావు



ఎచ్చెర్ల క్యాంపస్: ఆర్‌జీయూకేటీ ఎస్‌ఎంపురంలో గాంధీ, శాస్త్రి జయంతి సందర్భంగా విద్యార్థుల ప్రతిజ్ఞ



ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వీసీ రజని, సిబ్బంది



జి.సిగడాం: దవళపేటలో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సర్పంచ్ వడిశ మహేశ్వరరావు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి



శ్రీకూర్మనాథాలయంలో స్వచ్ఛతా హి సేవలో పాల్గొన్న అధికారులు



గోరువానిపేటలో స్వచ్ఛతా కార్యక్రమంలో సత్యసాయి భక్తులు

గార: పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఐసీడీఎస్ పీడీ, మండల ప్రత్యేకాధికారి బి.శాంతిశ్రీ అన్నారు. విష్ణుక్షేత్రం శ్రీకూర్మనాథాలయంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. శ్వేతపుష్కరిణి చుట్టూ ఉన్న చెత్తను తొలగించారు. అందరి ఆరోగ్యం కోసం ప్రజలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శిమ్మ రామ్మోహనరావు, ఈవోపీఆర్డీ రాము, ఈవో చెట్టు శంకరరావు, అందవరపు బాలకృష్ణమూర్తి, కై బాడి రాజు, గోర సురేష్, మైగాపు ప్రభాకర్ ఉన్నారు.

గోరువానిపేటలో...

సత్యసాయిబాబా 99వ జన్మదినోత్సవం వేడుకల దీక్షల్లో భాగంగా స్వచ్ఛత నుంచి దివ్యత్వం పేరిట గోరువానిపేటలో సాయి భక్తులు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి బోరు బావుల వద్ద చెత్తా చెదారాన్ని భక్తులు తొలగించారు. కార్యక్రమంలో యూత్ కో ఆర్డినేటర్ కె.ఆదినారాయణ, సూర్యనారాయణ, పాపారావు, అప్పన్న, బాల వికాస్ చిన్నారులు పాల్గొన్నారు.

స్వచ్ఛత నుంచి దివ్యత్వం



పరిసరాల పరిశుభ్ర చేస్తున్న సత్యసాయి సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: స్వచ్ఛత నుంచి దివ్యత్వం సాధ్యమని సత్యసాయి సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.లక్ష్మణరావు అన్నారు. స్వచ్ఛత నుంచి దివ్యత్వం కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఇందులో భాగంగా బలగలోని సత్యసాయి మందిరం ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా బుధవారం నుంచి ఈ నెల 20వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఇందులో భాగంగా కార్యాలయాలు, దేవాలయాల పరిసరాలను పరిశుభ్రం చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సూర రామచంద్రరావు, పూర్వపు అధ్యక్షులు గంగుల రమణబాబు, జిల్లా సేవ సమన్వయకర్త పప్పల నాగేశ్వరరావు, జోనల్ కన్వీనర్ శివన్నారాయణ, జిల్లా జాతీయ నారాయణసేవ ఇన్‌చార్జి అప్పారావు, యూత్ కోఆర్డినేటర్ శివకుమార్ పాల్గొన్నారు.

108 వాహనంలో ప్రసవం



పాపకు జన్మనిచ్చిన తల్లి

గార: 108 వాహనం సిబ్బంది సకాలంలో స్పందించడంతో పండంటి బిడ్డ ప్రసవం జరిగింది. గార మండలం కె.సైరిగాం పంచాయతీ రాఘవాపురం గ్రామానికి చెందిన చింతాడ రోజాకు పురిటి నొప్పులు రావడంతో ఆశ వర్కర్ రమాదేవి సమాచారంతో గార 108 అంబులెన్సు చేరుకున్నారు. శ్రీకాకుళం తీసుకెళ్తుండగా మార్గమధ్యలో నొప్పులు ఎక్కువవ్వడంతో వాహనం నిలిపేసి సిబ్బంది సపర్యలు చేయడంతో పండంటి పాప పుట్టింది. తల్లీబిడ్డలు క్షేమంగా ఉన్నారు. ఈఎంటీ హరీష్, పైలట్ నారాయణరావులను కుటుంబ సభ్యులు అభినందించారు.

ఆర్థికసాయం అందజేత

రణస్థలం: మండలంలోని పాతర్లపల్లి జెడ్పీ హైస్కూల్లో సస్‌స్లేడ్ కూలి అదే గ్రామానికి చెందిన వనం కృష్ణంరాజు ఇటీవల మృతి చెందాడు. ఆ కుటుంబానికి పాతర్లపల్లి హైస్కూల్లో చదువుకున్న 2011 విద్యార్థులు తమవంతు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు. గాయపడిన కోరాడ శ్రీరాముకి రూ.6,500 అందించారు.

టాప్ 10 నగరాల్లో శ్రీకాకుళం



ప్రతిజ్ఞచేస్తున్న మంత్రి, కలెక్టర్, ఎమ్మెల్యే, అధికారులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: పారిశుద్ధ్య నిర్వహణలో శ్రీకాకుళం నగరం దేశంలోనే టాప్‌టెన్ జాబితాలో చోటు సంపాదించాలని, స్వచ్ఛ శ్రీకాకుళం నిర్మాణం అందరి బాధ్యత కావాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. బుధవారం స్వచ్ఛతా హి సేవ ముగింపు కార్యక్రమంలో భాగంగా డచ్ బంగ్లా వద్ద ఏర్పాటు చేసిన అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. అంతకుముందు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్‌తో కలిసి అరసవల్లి మిల్లు జంక్షన్ నుంచి 80 అడుగుల రోడ్డు మీదుగా కలెక్టరేట్ వద్ద ఉన్న డచ్ భవనం వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను నాయకులు, అధికారులు తిలకించారు. అనంతరం సఫాయి మిత్రలకు, పలు స్వచ్ఛంద సంస్థలకు, విద్యార్థులకు సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఇటీవల విజయవాడలో వరదల సందర్భంగా శ్రీకాకుళం నుంచి వెళ్లిన పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేకంగా సన్మానించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్, ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్, కార్పొరేషన్ కమిషనర్ ప్రసాదరావు, డీఎస్పీ సీహెచ్.వివేకానంద, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ బి.సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం.. ప్రాణదానం

రణస్థలం: యువత రక్తదానానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని బంటుపల్లి పంచాయతీలో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డీఎస్పీ వివేకానంద, రణస్థలం, లావేరు ఎస్ఐలు చిరంజీవి, లక్ష్మణరావు రక్తదానం చేశారు. 612 మంది రక్తదానం చేశారు. శ్రీకాకుళంలోని వివిధ బ్లడ్ బ్యాంక్‌లకు రక్తాన్ని అందజేశారు. డీఎంహెచ్‌ఓ బొడ్డేపల్లి మీనాక్షి, డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్, డ్వామా పీడీ సుధాకర్, రెడ్ క్రాస్ అధ్యక్షుడు పి.జగన్మోహన్‌రావు, వివిధ శాఖ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

యువత అన్ని రంగాల్లో రాణించాలి

జి.సిగడాం: యువత గ్రామ అభివృద్ధితోపాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షుడు పేడాడ శ్రీరామ్మూర్తి అన్నారు. మండలంలోని దవళపేటలో వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న పేడాడ స్వాతినాయుడును బుధవారం ఘనంగా సత్కరించారు. సర్పంచ్ వడిశ మహేశ్వరరావు, మాజీ సర్పంచ్ కంచరాన సూరన్నాయుడు, బొడ్డేపల్లి ఉదయ్‌కుమార్, పేడాడ శ్యామలరావు, నారాయణరావు, శ్రీనివాసరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దసరా సెలవుల్లో బడులు తెరిస్తే చర్యలు

శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్య పాఠశాలలకు గురువారం నుంచి దసరా సెలవులు వర్తిస్తాయని డీఈఓ డాక్టర్ తిరుమల చైతన్య తెలిపారు. ఈ నెల 3 నుంచి 13వ తేదీ వరకు సెలవులు ఉంటాయని.. మరలా 14వ తేదీన పాఠశాలలు పునఃప్రారంభమవుతాయని చెప్పారు. ప్రత్యేక తరగతుల పేరిట బడులు తెరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రేమావతారుడు మెహెర్‌బాబా



ప్రసంగిస్తున్న ముఖ్యవక్త పావని

శ్రీకాకుళం కల్చరల్: అవతార్ మెహెర్‌బాబా ప్రేమ స్వరూపుడని, ఆతని ప్రేమను పొందటం మన అదృష్టమని విశాఖకు చెందిన సాహితీవేత్త పావని అన్నారు. పట్టణంలోని పాతశ్రీకాకుళంలో అవతార్ మెహెర్ బాబా మందిరం, పాతశ్రీకాకుళం కేంద్రం 32వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా బుధవారం జరిగాయి. ఈ సందర్భంగా ప్రేమిక సహవాస్‌లో ఆమె బాబా గురించి వివరించారు. మనం బాబా ప్రేమికులమా మనం బాబాచే ప్రేమించబడుతున్నామా అనే విషయంపై పలు ఉదాహరణలతో ప్రసంగించారు. గాజువాక నుంచి వచ్చిన విజయలక్ష్మి, కామేశ్వరి, శివరామ్‌ప్రసాద్‌లు మెహర్ బాబా సంకీర్తనలు గానం చేశారు. మందిరం సభ్యులు ఆనంద్‌కుమార్, నాగమణి పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలందించాలి

శ్రీకాకుళం అర్బన్: మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ఖాతాదారులకు మరింతగా సేవలందించాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. అఖిల భారత ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల గోల్డెన్ జూబ్లీ వార్షికోత్సవ వేడుకలు శ్రీకాకుళంలో బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు హాజరు కావాల్సి ఉన్నప్పటికీ అనివార్యకారణాలతో రాలేకపోయారన్నారు. కేంద్రమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ఏఐఆర్‌ఆర్‌బీఈఏ సెక్రటరీ జనరల్ వెంకటేశ్వరరెడ్డి, ఉభయ సంఘాల ప్రెసిడెంట్లు కె.కె.మక్కడ్, పి.వేణుగోపాలరావు, జనరల్ సెక్రెటరీలు గంట అప్పలనాయుడు, కె.వి.ఎస్.వి.ఎన్.రాజు పాల్గొన్నారు.

ఏపీహెచ్‌బీ కాలనీలో మెగా వైద్య శిబిరం

శ్రీకాకుళం అర్బన్: మహాత్ముని తత్వాన్ని ప్రతిఒక్కరూ అలవర్చుకోవాలని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ బొడ్డేపల్లి సురేష్ అన్నారు. ఏపీ హెచ్‌బీ కాలనీలో మహాత్మగాంధీ, లాల్ బహదూర్‌శాస్త్రిల జయంతి సందర్భంగా లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్, రోటరీ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపును బుధవారం నిర్వహించారు. పలువురు రక్తదానం చేశారు. వంద మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. క్లబ్ కార్యదర్శి డాక్టర్ పైడి సింధూర, రోటరీ క్లబ్ అధ్యక్షులు ముని శ్రీనివాసరావు పాల్గొన్నారు.